జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 9-5-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 333 పేజీలు: 4 వెల : రూ.7




# పాక్‌పై.. భారత్..

# సింహగర్జన

- ☞ పాక్ దుస్సాహసం.. తిప్పికొట్టిన భారత్
- ☞ యుద్ధ విమానాలు, డ్రోన్లతో జమ్మూ, రాజస్థాన్, పంజాబ్‌పైకి దాడి
- ☞ 3 ఫైటర్ జెట్లసహా అన్నింటినీ చిత్తుచేసిన భారత సైన్యం
- ☞ భారత్ సరిహద్దు రాష్ట్రాల్లో బ్లాక్‌అవుట్
- ☞ ఇళ్లలో నుంచి బయటకు రావొద్దని ప్రజలకు హెచ్చరిక
- ☞ ప్రధాని మోదీకి పరిస్థితిని వివరించిన డోభాల్
- ☞ ఢిల్లీలో హై అలర్ట్.. దేశవ్యాప్తంగా అప్రమత్తత
- ☞ పాకిస్థాన్ రక్షణ వ్యవస్థల ధ్వంసం చేసిన భారత్
- ☞ పాకిస్థాన్, పీవోకేపై పెద్ద ఎత్తున దాడులకు దిగిన భారత్
- ☞ కరాచీ, లాహోర్, తదితర ప్రాంతాల్లో భారీగా నష్టం
- ☞ పాకిస్థాన్ ప్రధానిని తరలించిన సైన్యం

4లో









## వైభవంగా ఆదిత్యుని కళ్యాణం

**శ్రీకాకుళం, మే 8(వార్త):** ప్రత్యక్ష దైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి వైభవంగా కళ్యాణం నిర్వహించారు. ఈరోజు ఉదయం 8.00 గంటలకి వైశాఖ శుద్ధ ఏకాదశి లి పురస్కరించుకొని స్వామి వారికి కళ్యాణం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ఇప్పిలి శంకర శర్మ గారు తెలిపారు. ఆలయ అర్చకులు మరియు వేద పండితులు వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగిందని ఆలయ సూపరిండెండెంట్ కనకరాజు తెలిపారు.



# ఒడిశా సరిహద్దు గ్రామాలకు రహదారి

**-దశాబ్దాల నాటి కల నెరవేరింది**

**-కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు**



**మెళియాపుట్టి, మే 8(వార్త):** వెనుకబడిన పాతపట్నం నియోజకవర్గంలో ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతానికి కూతవేటు దూరములనున్న గంగన్నపేట, సంతలక్ష్మీపురం గ్రామాలతో పాటు గిరిజన ప్రాంతాలైన కొత్తపేట, అనంతగిరి, రింపి తదితర ఈ ప్రాంతీయుల పూర్తిస్థాయిలో రహదారి నిర్మాణం చేపట్టాలని దశాబ్దాల నాటి కల నెరవేరిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. మండలంలో గల టీజీ రోడ్డు నుండి గంగన్నపేట సంతలక్ష్మిపురం వరకు ప్రధానమంత్రి జన్మాన్ 2.65 కోట్ల రూపాయల నిధులతో రహదారి నిర్మాణం, నేలబొంతు రోడ్డు నుండి అనంతగిరి మీదుగా రింపి వరకు కోటి 90 లక్షల రూపాయలతో తారురోడ్డు నిర్మాణం, ఆల్ ఆంధ్ర రోడ్ నుండి కూర్మన్నపేట మీదుగా కొత్తపేట వరకు 90 లక్షల రూపాయలతో తారురోడ్డు నిర్మాణం, మెలియాపుట్టి మండల కేంద్రంలో 6.28 కోట్ల రూపాయలతో ఎం ఎస్ ఎం ఈ ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి సంబంధించి పలు శంకుస్థాపన కార్యక్రమలలో గురువారం నాడు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాతపట్నం నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడి ఉందని, ఈ నియోజకవర్గన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ముందుకు తీసుకుని వెళ్లడమే ధ్యేయంగా తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. వెనుకబడిన గిరిజన ప్రాంతమైన మెలియాపుట్టి మండల కేంద్రంలో ఎం ఎస్ ఎం ఈ ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించే దశగా పెట్టుబడులను కల్పించి ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో పారిశ్రామిక ఆభివృద్ధికి బాటలు వేస్తూ చిన్న పరిశ్రమల ఏర్పాటుకు నాంది పలికిందన్నారు. దీంట్లో భాగంగానే మెళియాపుట్టిలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పార్క్ లు ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలకు ఉపాధి అవకాశాలు ఉంటాయని, ఇతర ప్రాంతాలకు వెళ్లే వలసలు నివారించుకోవచ్చన్నారు. పార్క్ కు కేటాయించిన స్థలంలో మౌలిక సదుపాయాలతో పాటు రానున్న కాలములో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు తరలిరావాలని పిలుపునిస్తూనే అందరు తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఇండస్ట్రియల్ పార్క్ నుండి మూలపేట పోర్టు వరకు రోడ్డు అనుసంధానం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎన్నికల ముందు ఇచ్చే హామీలు నెరవేర్చే కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల నిర్మాణం, విద్య, వైద్యం, పారిశ్రామికభివృద్ధి తదితర అన్ని రంగాలలో ముందుండేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తోపాటు స్థానిక ఎమ్మెల్యే మావిడి గోవిందరావు, శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్, టెక్కలి ఆర్డిఓ, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పహల్గామ్ మృతులకు ఆపరేషన్ సింధూర్ అంకితం

**పలాస, మే 8(వార్త):** ఉగ్రదాడికి ఏ క్షణానైనా భారత్ ప్రతీకారం తీర్చు కుంటుందని అందరూ ఎదురుచూస్తున్న తరుణంలో పాకిస్థాన్, కలలో ఊహించనివిధంగా ఉగ్రవాద స్థావరాలపై క్షిపణులతో విరుచుకుపడ్డాయనీ పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. గురువారం పలాస ఇందిరాగాంధీ చౌక్ వద్ద నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ పహల్గామ్ లో పైశాచిక ఉగ్రదాడి అంతా పాకిస్థాన్ దేశంలో పురుడు పోసుకుని వేళ్లూనుకున్న ఉగ్రవాద సంస్థలను కూకటివేళ్లతో సహా పెకిలించేందుకు భారత్ రంకణం కట్టుకుందాన్నారు. అదుకు బుధవారం 15 నుండి 1:30. గంటల మధ్య చర్చించి భారత భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ నిర్వహించిందన్నారు. పాకిస్థాన్ పాక్ ఆక్రమితలోని తొమ్మిది కీలక ఉగ్రవాద స్థాపకాలను లక్ష్యంగా చేసుని భారత త్రివిధ దళాలు క్షిపణులతో పరుచుకుపడ్డాయనీ. అత్యంత కచ్చితత్వం, పక్క ప్రణాలికతో గొడవలకు త్రో ఇవ్వకుండా వాని ఉగ్ర స్థావరాలపై, మదరసాలపై భారత సాయుద దళాలు మట్టుబొట్టాయని చెప్పారు. పహల్గామ్ దాడిలో మృతి చెందిన ప్రతి ఒక్కరికి ఆపరేషన్ సింధూర్ అంకితమని, భారత్ దేశానికి గర్వకారణం అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో పాకిస్థాన్ ఘాటైన సమాధాను ఇచ్చారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇండియన్ ఆర్మీకి సెల్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో పలాస జీడిపప్పు వ్యాపారస్తులు, టిడిపి నాయకులు, భారత అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బత్తిలి యస్సైగా అప్పారావు



**భామిని, మే 8(వార్త):** బత్తిలి పోలీస్టేషన్ యస్సై గా జి అప్పారావు విధుల్లో చేరనున్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న యస్సై అనిల్ కుమార్ సాలూరు టౌన్ కు బదిలీ పై వెళ్ళనున్నారు.సాధారణ బదిలీలలో బాగంగా యస్సై అనిల్ కుమార్ సాలూరు వెళ్ళనుండగా స్పెషల్ బ్రాంచ్ లో పనిచేస్తున్న అప్పారావు గారిని బత్తిలి స్టేషన్ లో యస్సైగా నియమించారు.

# క్రికెట్ టోర్నీని ప్రారంభించిన కూన



**సరుబుజ్జిలి, మే 8(వార్త):** పురుషోత్తపురం గ్రామం లో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కిల్లి అప్పలనాయుడు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆమదాలవలస శాసన సభ్యులు మరియు పియుసి చైర్మన్ కూన రవికుమార్ ప్రారంభించారు. క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు వేసవి సెలవుల్లో ఇటువంటి పోటీలను నిర్వహించడంపై నిర్వాకుడు అయిన కిల్లి జగన్ ను అభినందించారు. యువతకు క్రీడలపై ఆసక్తి పెరగాలన్నారు. క్రీడలు ఆడటం వలన యువతకు ఆరోగ్యం తో పాటు ఉపాధి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని చెప్పారు కార్యక్రమం లో డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, అంబాల రాంబాబు, కిల్లి శేషు, కిల్లి సిద్దార్థ్, పొన్నాడ ఉగ్ర నరసింహ, గోవింద్, కూటమి నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కుంభా రవిబాబును కలసిన నీలకంఠం



**మందస, మే 8(వార్త):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా పరిశీలకుడు, ఎస్టీ రాష్ట్ర మాజీ చైర్మన్, ప్రస్తుత శాసనమండలి సభ్యుడు(ఎమ్మెల్సీ) కుంభ రవిబాబు పలాస నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెసు పార్టీ ఎస్టీ విభాగం అధ్యక్షుడు సవర నీలకంఠం(బిట్టుబాబు) మర్యాదపూర్వకంగా కలిశారు. విశాఖపట్నంలోని రవిబాబు నివాసంలో కలిసిన బిట్టుబాబు జిల్లాలోని గిరిజన సమస్యలపై, అదేవిధంగా రాజకీయ పరిస్థితులపై మాట్లాడం జరిగిందని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పరిశీలకుడుగా నియమితులైన రవిబాబుకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# ఆదివాసీలపై సైనిక చర్యను ఆపాలి




**పలాస, మే 8(వార్త) :** ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న సైనిక చర్యను నిలువుదల చేయాలని అలాగే మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని అంతేకాకుండా దేశ ప్రజలైన ఆదివాసీల పైన సర్కార్ యుద్ధాన్ని నిలుపుదల చేయాలని ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు పలాస మండలం బొడ్డపాడు గ్రామంలోనీ అమరవీరుల స్మారక మందిరంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్రి దానేసు, అలాగే న్యూ డెమోక్రసీ డెమోక్రసీ జిల్లా నాయకులు తాండ్ర ప్రకాష్, వంకల మాధవరావు, అమరవీరుల బంధుమిత్రుల సంఘం అధ్యక్షులు జోగి కోదండరావు, ప్రగతిశీల కార్మిక సమైక్య నాయకులు మద్దెల ధర్మారావు, పుచ్చ దుర్యోధన, పిడి యం రాష్ట్ర నాయకులు సాలిని. వీరాస్వామి, సిపిఎం నాయకులు కోనారీ మోహన్ రావు, పిఓడబ్ల్యు నాయకురాలు పోతన పల్లి కుసుమ, రైతు కూలి సంఘం నాయకులు కోనేరు రమేశ్ లు మాట్లాడుతూ అడవుల నుంచి ఆదివాసులను వెల్లగొట్టి అక్కడ సంపదను కార్పొరేట్లకు అం

దించడమే ఆపరేషన్ కగార్ లక్ష్యమని వివరించారు. మన దేశ సంపదను కార్పొరేటర్లు అందించడం కోసమే కేంద్ర ప్రభుత్వం అక్కడ ఆపరేషన్ కగార్ పేరుతో ప్రజలపై యుద్ధము చేస్తుందని ఆరోపించారు 2005లో సల్వాజుడు పేరుతో 2009లో ఆపరేషన్ గ్రీన్ పేరుతో 2017లో ఆపరేషన్ సమాధానీ పేరుతో 2024 లో ఆపరేషన్ కగార పేరుతో ప్రభుత్వాలు ప్రజలపై యుద్ధము కేంద్ర ప్రభుత్వం చేస్తుందని గుర్తు చేశారు. పాలకులు రాజ్యాంగం కల్పిస్తున్న అన్ని చట్టాలను ఉల్లంఘించడమేనని వక్తలు పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మధ్య భారతంలో మావోయిస్టు పార్టీ లేకుండా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడం దురదృష్టకరమని అన్నారు. ఉద్యమకారులను ఆదివాసీలను బూటకపు ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేసినంత మాత్రాన విప్లవ ఉద్యమాలు ఆగవని మావోయిస్టు పార్టీ లేకుండా ఉండదని వారు స్పష్టం చేశారు. ఆపరేషన్ కగా ర్కు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రజా కళామండలి రాష్ట్ర నాయకులు కొర్రాయి నీలకంఠం ఆధ్వర్యంలో విప్లవ గీతాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో లిబరేషన్ నాయకులు కుత్తుమ దుష్యంత్ తోపాటు వజ్రపు కొత్తూరు, మందస, పలాస, టెక్కలి తదితర ప్రాంతాల నుంచి విప్లవ అభిమానులు పాల్గొన్నారు.

## రెండు కుటుంబాలకు అండగా వెల్కమ్

**ఎచ్చెర్ల, మే 8(వార్త):** రెండు నిస్సహాయ కుటుంబాలకు అండగా వెల్కమ్ సేవ ఫౌండేషన్ అండగా నిలిచిందని న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు మేనేజర్ డా. టి. మణికంఠ గురువారం అన్నారు. ఎచ్చెర్ల మండలం అజ్జరాం గ్రామ పంచాయతీకి చెందిన టెంక రమేష్ ఇటీవల మరణించడంతో ఆ కుటుంబానికి రెండు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులు, నగదుని అందించామని వెల్కమ్ సేవ ఫౌండేషన్ అధ్యక్షులు తాతారావు తెలిపారు. డి.మత్స్యలేషం పంచాయతీలో కె.మత్స్యలేషం గ్రామానికి చెందిన నవీన్ నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సహాయాన్ని న్యూ మణికంఠ చేతులమీదుగా అందించామన్నారు. కార్యక్రమంలో వెల్కమ్ సేవ ఫౌండేషన్ ప్రెసిడెంట్ యం.తాతారావు, వైస్ ప్రెసిడెంట్ బి.మురళీమోహన్, సెక్రటరీ దాలిబాబు, ట్రెజరర్ మూర్తి, సురేష్, లక్ష్మణరావు, తాతారావు, అప్పన్న, మాధురి, రమేష్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# విద్యార్థులకు దేశభక్తి బోధన

**మందస, మే 8(వార్త):** మందస పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు దేశభక్తిని బోధించారు. అదేవిధంగా దేశభక్తితో పాటు జనగణమన గేయం అర్థాలను వివరించారు. గ్రంథాలయ అధికారిణి జె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు టి.జయరాం విద్యార్థులకు దేశభక్తి పాఠాలను బోధించారు.





## కార్యకర్తల అండగా తెలుగుదేశం

**ఆమదాలవలస, మే 8(వార్త):** పేదవాడి సంక్షేమం అభివృద్ధితో పాటు కార్యకర్తలకు అండగా నిలిచింది పార్టీ తెలుగుదేశం అని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గురువారం మధ్యాహ్నం పట్టణ పరిధి మెట్టెక్కివలస ప్రాంతంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందిన వారికి సభ్యత్వ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీకి లేనంతగా తెలుగుదేశం పార్టీకి సభ్యులు ఉన్నారని అన్నారు. సభ్యత్వం పొందిన వారు అనుకొని సంఘటనలో మృతి చెందితే పార్టీ ఆదుకుంటుందని అన్నారు. ప్రతి సభ్యత్వ కార్డుదారునికి పార్టీ తరపున ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిందని గుర్తు చేశారు. నాడు ఎన్టీఆర్ నుండి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తెలుగుదేశం ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగళ్ళ మురలీధర్, గొల్లపల్లి సింహాద్రి, గురుగుబెల్లి వినోద్, వైకుంఠరావు, పాస్టర్ విజయ్ కుమార్ తంగి గురయ్య, ఎన్ని శ్రీదేవి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆ టెక్నికల్ అసిస్టెంట్ మాకొద్దు



**మెళియాపుట్టి, మే 8(వార్త):** ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న పడాల వెంకటరమణ (బేర్ ఫుట్ టెక్నీషియన్) మాకొద్దని, ఆయన టీఏగా మా గ్రామానికి వస్తే మేము ఉపాధి హామీ పథకంలో వేతనదారులుగా పని చేయమని ముక్తకంఠంతో గ్రామస్తులంతా నిరసన వ్యక్తం చేస్తూ ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన వైనం మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే ఉపాధి హామీ పథకంలో మాకు ఇచ్చే కొలతల ప్రకారం పని చేస్తున్నప్పటికీ ఇదివరకుటు కంటే ఇప్పుడు ఉపాధి వేతనం ఎందుకు తక్కువగా వస్తుందని వేతనదారులంత కలిసి పని దగ్గరికి వచ్చిన టెక్నికల్ అసిస్టెంట్ రమణకు అడగగా దీనికి ఆయన సమాధానం చెప్పే తీరుగాని సక్రమంగా లేకపోవడంతో పాటు ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్త్రీ, పురుష బేధం లేకుండా దుర్భాషలాడుతున్నారని దీనిపై వేతన్దారులంతా ముక్తకంఠంతో స్థానిక ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండాకు ఫిర్యాదు చేశారు. ఇకపై టిఏగా పెద్దపద్మాపురం గ్రామానికి వెంకటరమణ వచ్చినట్లయితే తమంత ఉపాధి హామీ పథకం పనులుకు చేయలేమని, ఆయనను పెద్దపద్మాపురం టి ఏ గా విధుల నుండి తప్పించాలన్నారు. బుధవారం సైతం పనికి రాకుండా నిరసన చేయడంతో దీనిపై ఎపీవో టి .రవి, ఈసీ ఆదినారాయణ రెడ్డి లు బుధవారం నాడు పెద్దపద్మపురం గ్రామాన్ని చేరుకొని గ్రామ పెద్దలతో సమక్షంలో వేతనదారులతో మాట్లాడారు. దీనిపై వారంతా ముక్తకంఠంతో మాట్లాడుతూ టి ఏ గా రమణను మా గ్రామం నుండి తప్పించాలని అనేక అంశాలను వారి ముందు తీసుకువచ్చారు. దీనిపై ఏపీఓ రవి సమస్యను ఉన్నతధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని, మీరంతా ఎప్పటిలాగే పనులకు వెళ్లాలని కోరారు. ఏపీఓ రవి, ఈసీ ఆదినారాయణ రెడ్డి లతోపాటు సర్పంచి ప్రతినిధి శ్రీధర్, ఎంపీటీసీ ప్రతినిధి ఋషి, టిడిపి నాయకులు వసంత్, గ్రామ పెద్దలు, వేతనదారులు తదితరులున్నారు.

## వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన కల్పించండి

**పలాస, మే 8(వార్త):** వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు అనే ఉద్దేశంతో ప్రభుత్వం వారు మనమిత్ర యాప్ ను ప్రవేశపెట్టారని, ఈ విషయమై గురువారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో అన్ని సచివాలయం ల కార్యదర్శులతో జరిగిన సమావేశం కమిషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మిత్ర యాప్ ద్వారా మన ఇంటిలో నుండే మన ఫోన్ ద్వారా ప్రభుత్వ సేవలు అన్నిటిని పొందుటకు గాను ప్రజలందరికీ అవగాహన కల్పించుటకు వారి వారి సచివాలయంల పరిధిలోగల ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు మనమిత్ర యాప్ పై ప్రజలకు అవగాహన కల్పించవలసిందిగా కార్యదర్శులను ఆదేశించారు. ఈ యాప్ ద్వారా ప్రభుత్వ సేవలు అనగా జనన మరణ సర్టిఫికెట్లు, ఆస్తిపన్ను చెల్లించుటకు, కొళాయి కనెక్షన్ తీసుకొనుటకు, రిజిస్ట్రేషన్లు చేయించు కొనుటకు, కుల ధృవీకరణ పత్రములు పొందుటకు ఇలా ప్రతి వ్యక్తికి అవసరమైన అన్ని సేవలు కూడా ఈ యాప్ ద్వారా ఇంటిలో నుండే సర్వీసులు పొందుటకు గాను అవకాశం కలదని చెప్పారు.




# తలసీమియా బాధితుల కోసం రెడ్‌క్రాస్ రక్తమార్పిడి కేంద్రం

**శ్రీకాకుళం, మే 8(వార్త):** ప్రపంచ రెడ్‌క్రాస్, ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాధితుల కోసం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ ఏర్పాటు చేసిన రక్తమార్పిడి కేంద్రాన్ని రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర రెడ్‌క్రాస్ అధ్యక్షుడు అబ్దుల్ నజీర్ ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్‌క్రాస్ అధ్యక్షుడు స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఐఏఎస్ మాట్లాడుతూ తలసీమియా బాధితుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా రెడ్‌క్రాస్ శాఖ చేపట్టిన సేవా కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తలసేమియా బాధితుల కోసం రక్తమార్పిడి కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. మెరుగైన వైద్య సేవలందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, వారి కోసం ఈ కేంద్రాలు తోడ్పడతాయని చెప్పారు. యువత పర్యావరణ పరిరక్షణలోనూ చురుకుగా పాల్గొనాలన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు మాట్లాడుతూ ప్రతి బుధవారం తలసీమియా బాధిత పిల్లలకు రక్తమార్పిడి జరుగుతుందని, అవసరమైన వైద్య పరీక్షలు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. రాను



పోను రవాణా ఖర్చులు, పౌష్టికాహారం కూడా అందిస్తున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా మొత్తం ఆరుగురికి రక్త మార్పిడి చేయగా, శివాని గ్రూప్ ఆఫ్ కాలేజెస్‌కి చెందిన 30 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. బాధితులకు పౌష్టికాహార కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ డి. పృథ్వీ రాజ్ కుమార్, ఆర్డీవో సాయి ప్రత్యూష , జిల్లా అగ్నిమాపకాధికారి మోహన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అనిత, డ్రగ్స్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్, రెడ్‌క్రాస్ కార్యదర్శి బి. మల్లేశ్వరరావు, వైస్ చైర్మన్ డాక్టర్ కె. సుధీర్, ట్రెజరర్ కనుగుల దుర్గా శ్రీనివాస్, నిక్కపన్న, చిన్మయి రావు, పి. శ్రీకాంత్, ఎం. కళ్యాణ్ చక్రవర్తి, కేకేవి పురుషోత్తమరావు, నూక సన్యాసిరావు, రాజేంద్ర కర్ణాలు, పెంకి చైతన్య, సురంగి మోహన్ రావు, డాక్టర్ జి ఆర్ శ్రీకాంత్, కె.సచిత్ర, డాక్టర్ ధర్మాన లక్ష్మీనారాయణ, అధికారులు, రెడ్‌క్రాస్ సిబ్బంది, తలసీమియా బాధితుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ నేత దామోదరం సంజీవయ్య



**శ్రీకాకుళం, మే 8(వార్త):** దేశం గర్వించదగ్గ నేత దామోదరం సంజీవయ్య అని దామోదరం సంజీవయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డా.కంఠ వేణు ,ప్రధాన కార్యదర్శి తైక్వాండో శ్రీనులు పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానాయకుడు సంజీవయ్య అని కొనియాడారు. దామోదరం సంజీవయ్య మెమోరియ ట్రస్ట్ ఆద్వర్యంలో గురువారం సంజీవయ్య వర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళామందిర్ ఎదురుగా ఉన్న సంజీవయ్య పార్క్ లో ఆయన విగ్రహానికి డా.కంఠ వేణు,తైక్వాండో శ్రీనుల ఆద్వర్యంలో దళిత నాయకులు అంతా కలసి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. జోహార్ దామోదరం సంజీవయ్య అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా దామోదరం సంజీవయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డా.కంఠ వేణు,ప్రధాన కార్యదర్శి తైక్వాండో శ్రీనులు మాట్లాడుతూ దళిత కుటుంబంలో జన్మించి ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన మహా నాయకుడు దామోదరం సంజీవయ్య అన్నారు. తన పనితీరు ద్వారా యావత్ భారత దేశంలో గుర్తింపు పొందారన్నారు. నిరాడంబర నేతగా,నిస్వార్థంగా సేవలు అందజేసిన నాయకుడుగా దామోదరం సంజీవయ్య ఎంతో పేరు ప్రఖ్యాతులను సంపాదించుకున్నారన్నారు. దేశంలోనే వృద్ధులకి,వికలాంగులకి పెన్షన్ పథకాన్ని అమలు చేసిన తొలి ముఖ్యమంత్రిగా ఆయన నిలిచారన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన దామోదరం సంజీవయ్య ఆశయాల సాధన కోసం తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్స్ ఇండియా మిషన్ ,దళిత సంఘాల నాయకులు పురుషోత్తం రాంబాబు, పెయ్యల చంటి, నేతల అప్పారావు, కొత్తూరు సత్యన్నారాయణ, సాకేటి నాయడు,నందేసు, సూర్యనారాయణ, ఉదయ్ ,ఈశ్వరరావు,అబ్బాస్ , తేజ,తాలాడ శేఖర్ ,బుడమూరు రామారావు, సీర రాజేశ్వరి,హారతి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి.. సంక్షేమం... కూటమి ప్రభుత్వ లక్ష్యం

**-ప్రతి ఒక్కరూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి**

**- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**

**పలాస, మే 8(వార్త):** అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాగాలనేదే కూటమి ప్రభుత్వ ఆశయమని ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు. పలాస మండలం రామకృష్ణపురంలో మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్‌ఎంఈ) పార్కు గురువారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "స్వర్ణాంధ్ర విజన్ 2047ను సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన దశలవారీ కార్యాచరణలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఓ ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటు చేస్తున్నారు. పలాసలోని ఈ పార్క్ యువతకు ఉద్యోగ అవకాశాలు, పెట్టుబడిదారులకు కొత్త అవకాశాలు అందిస్తుందని" చెప్పారు. ఎంఎస్‌ఎంఈ కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా మౌలిక వసతులు కల్పించనున్నట్టు తెలిపారు. ఇప్పటి నుంచే సంపద సృష్టించే దిశగా ఆలోచించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి విశిష్టత. ఉద్యోగాల కోసం వెతకడం కాదు, ఉద్యోగాలను సృష్టించే స్థాయికి ప్రజలను తీసుకెళ్లాలన్నదే సీఎం ఆలోచన అని పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్లలో పలాస పారిశ్రామికంగా గుర్తింపు పొందేలా ఈ పార్క్ మార్గం చూపుతుందన్నారు. రూ.12.50 కోట్లతో 60 ఎకరాల్లో పార్క్ అభివృద్ధి ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ జయచంద్ర మాట్లాడుతూ రామకృష్ణపురం గ్రామంలో 60.84 ఎకరాల భూమిని పార్క్ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం ఏపీఐఐసీకి అప్పగించిందన్నారు. కేంద్ర ఎంఎస్‌ఎంఈ మౌలిక వసతుల అభివృద్ధి పథకంలో భాగంగా రూ.12.50 కోట్ల వ్యయంతో 76



పారిశ్రామిక ప్లాట్లతో ఈ పార్క్ న్ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రాజెక్టుకు 70 శాతం నిధులు కేంద్రం, 30 శాతం రాష్ట్రం ఇస్తాయన్నారు. రూ.96 కోట్ల పెట్టుబడితో యూనిట్లు వస్తే, 1500 మందికి ప్రత్యక్షంగా, మరో 500 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పార్కులో ప్లాస్టిక్ రీసైక్లింగ్, గ్రాన్యూల్స్, ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, కారుగటెడ్ బాక్సు, డ్రై వాష్ యూనిట్లు, పేపర్, ప్యాకింగ్ ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. స్టార్టప్స్, చిన్న పెట్టుబడిదారులకు ఇది వరంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలాస ఆర్డీఓ వెంకటేష్, స్థానిక సర్పంచ్ కే. రూపవతి, ఏపీఐఐసి అధికారులు, పరిశ్రమలశాఖ సిబ్బంది, తహసీల్దార్ టి కళ్యాణ్ చక్రవర్తి, రైస్ మిల్లర్లు కె.వి గోపాల్, సిందిరి కిషోర్, కాజు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మల్ల శ్రీనివాసరావు, టంకాల రవిశంకర్ గుప్తా, టిడిపి నాయకులుపైరుకట్ల విట్టల్, లోడగల కామేశ్వరరావు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌కు 500 ఫిర్యాదులు



**పాతపట్నం, మే 8 (వార్త):** పాతపట్నంలోని టీడీపీ కార్యాల యంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే మామిడి గోవిందరావులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు 500 వరకూ అర్జీలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫిర్యాదు దారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వాటిని సమర్థవంతంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్, టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పోలీసుల తనిఖీలు

**శ్రీకాకుళం,మే8 (వార్త):** శ్రీకాకుళం జిల్లాలో ముఖ్యమైన పట్టణ కేంద్రాలు, రహదారి మార్గాలు , వాహనాలు, రైల్వే, బస్ స్టేషన్లు, హెూటల్, లాడ్జిలలో గురువారం రాత్రి పోలీసులు తనిఖీలు చేశారు. అనుమానస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేకంగా నిఘా ఉంచారు. రైల్వే, బస్ స్టేషన్లో ప్రతి ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అన్ని సబ్ డివిజనల్ లో డిఎస్పీ స్థాయి పోలీస్ అధికారులు పర్యవేక్షణలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీసు సిబ్బదితో తనిఖీలను నిర్వహించారు.














# పాక్‌పై.. భారత్.. సింహగర్జన

*** యుద్ధ విమానాలతో జమ్మూ, రాజస్థాన్, పంజాబ్‌పైకి పాకిస్థాన్ దాడి * 3 ఫైటర్ జెట్లసహా అన్నింటినీ చిత్తుచేసిన భారత సైన్యం * భారత్ సరిహద్దు రాష్ట్రాల్లో బ్లాక్అవుట్ * ఇళ్లలో నుంచి బయటకు రావొద్దని ప్రజలకు హెచ్చరిక * ప్రధాని మోదీకి పరిస్థితిని వివరించిన డోభాల్ * ఢిల్లీలో హై అలర్ట్.. దేశవ్యాప్తంగా అప్రమత్తత * పాకిస్థాన్ రక్షణ వ్యవస్థల ధ్వంసం చేసిన భారత్ * పాకిస్థాన్, పీవోకేపై పెద్ద ఎత్తున దాడులకు దిగిన భారత్ * కరాచీ, లాహెూర్, తదితర ప్రాంతాల్లో భారీగా నష్టం * పాకిస్థాన్ ప్రధానిని తరలించిన సైన్యం**

**ఢిల్లీ, మే 8 (వార్త):** భారత్, పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం ప్రారంభమైంది. గురువారం రాత్రి క్షిపణులు, ఆత్మాహుతి డ్రోన్లు, యుద్ధ విమానాలను భారత్ సరిహద్దు ప్రాంతాలకు పంపించి పాకిస్థాన్ దుస్సాహసానికి ఒడిగట్టింది. సరిహద్దు రాష్ట్రాలైన జమ్మూ కశ్మీర్, రాజస్థాన్, పంజాబ్‌లపైకి వాటిని వదిలింది. జమ్మూ విమానాశ్రయంతోపాటు సరిహద్దుల్లోని పలు సైనిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంది. 35 నిమిషాలపాటు సాగిన ఈ ప్రయత్నాలను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది. 8 డ్రోన్లను, 3 ఫైటర్ జెట్లను కూల్చేసింది. పాక్ పైలట్‌ను భారత సైన్యం బందీగా పట్టుకుంది. పాక్ దుస్సాహసంపై జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ సమీక్షించారు. అనంతరం ఆయన పూర్తి వివరాలను ప్రధాని మోదీకి తెలియజేశారు. పాక్ దాడి తర్వాత- ఫైసలాబాద్, సర్గోదాల్లోని ఆ దేశ రక్షణ వ్యవస్థలను భారత్ ధ్వంసం చేసింది. వాస్తవానికి బుధవారం రాత్రి నుంచీ దాడులకు ప్రయత్నిస్తున్న పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడిచేయడానికి 15 లక్ష్యాలను ఎంచుకుంది. దీన్ని ముందుగానే పసిగట్టిన భారత్ ఇంటిగ్రేటెడ్ కౌంటర్ మానవ రహిత ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థతో విజయవంతంగా అడ్డుకుంది. పాకిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లోని గగనతల రక్షణకు సంబంధించిన రాడార్లను, వ్యవస్థలను భారత్ గురువారం ఉదయం ధ్వంసం చేసింది. పాక్ రాజధాని నగరం ఇస్లామాబాద్‌లో గురువారం సైరన్ల మోత మోగింది. అదే సమయంలో ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కార్యాలయంలో సమావేశం జరుగుతుండటం గమనార్హం. గురువారం రాత్రి పాక్ మళ్లీ క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది. జమ్మూ, ఉధంపూర్, అఖ్నూర్, పూంఛ్, రాజస్థాన్‌లోని జైసల్మేర్, పోఖ్రాన్, పంజాబ్‌లోని పఠాన్‌కోట్, జలంధర్ లక్ష్యంగా పాక్ ఈ డ్రోన్లను ప్రయోగించింది. సత్వారా, సాంబా, ఆర్ఎస్ పురాల్లో క్షిపణి దాడులకు పాక్ ప్రయత్నించింది. జమ్మూ విమానాశ్రయం సహా పలు కీలక ప్రాంతాలవైపు డ్రోన్లు వచ్చాయి. దీంతో ప్రజలంతా వెంటనే ఇళ్లలోకి వెళ్లిపోయారు. దుకాణాలను మూసివేశారు. గగనతల రక్షణ వ్యవస్థ ఈ డ్రోన్లను విజయవంతంగా అడ్డుకుని కూల్చేసింది. జమ్మూ సిటీలో విద్యుత్తు సరఫరాను అధికారులు నిలిపేశారు. కమ్యూనికేషన్ వ్యవస్థలు మూగబోయాయి. జమ్మూలో పలు సైనిక కేంద్రాలున్నాయి. విమానాశ్రయంవద్ద భారీ శబ్దాలు వినిపించాయని స్థానికులు తెలిపారు. ఉరీలో పౌర నివాసాలే లక్ష్యంగా పాక్ దాడులకు తెగబడింది. జమ్మూ జిల్లా వ్యాప్తంగా సైరన్లు మోగిస్తున్నారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సైన్యం హెచ్చరికలు జారీ చేసింది. హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఐపీఎల్ మ్యాచ్‌ను భద్రతా కారణాలరీత్యా అర్ధంతరంగా రద్దు చేశారు. జమ్మూ, పఠాన్‌కోట్, ఉధంపూర్‌లను పాక్ డ్రోన్లు, క్షిపణులు లక్ష్యంగా చేసుకున్నాయి. వెంటనే వాటిని నిర్వీర్యం చేశాం. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు’ అని రక్షణశాఖ అధికార ప్రతినిధి గురువారం రాత్రి తెలిపారు. అయితే భారత్, పాకిస్థాన్‌లో ఏ మేరకు నష్టం వాటిల్లిందనేది శుక్రవారం ఉదయం బయటపడే అవకాశం ఉంది.


### పాక్‌పై బాంబుల వర్షం

తొలుత పాక్ చేసిన దాడిని అడ్డుకున్న భారత్, ఆ తర్వాత పాకిస్థాన్‌పై భారత్ త్రివిధ దళాలు బాంబుల వర్షం కురిపించింది. లాహెూర్, కరాచీ, గుజ్రన్‌వాలా, చాక్వాల్, బహావల్‌పుర్, మియానో, ఛార్, రావల్పిండిపై భారత్ దాడి చేసింది. భారత్ ప్రధాని రాజధానిని విడిచిపెట్టి సురక్షిత ప్రాంతానికి తరలిపోయారు. పాకిస్థాన్‌కు చెందిన ఒక ఎఫ్-16, రెండు జేఎఫ్-17 యుద్ధ విమానాలను భారత సైన్యం కూల్చేసింది. సైనిక స్థావరాలు, విమానాశ్రయాలే లక్ష్యంగా భారత్ దాడిచేసింది.

### పలుచోట్ల బ్లాకౌట్

పాక్ దాడుల నేపథ్యంలో గురువారం రాత్రి సరిహద్దు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో సైరన్ల మోత మోగింది. జమ్మూ కశ్మీర్, పంజాబ్, హరియాణా, రాజస్తాన్, గుజరాత్‌ల్లో పలుచోట్ల వైమానిక దాడుల హెచ్చరికలు జారీ అయ్యాయి. దాంతో పంజాబ్‌లోని పఠాన్‌కోట్, జలంధర్, అమృత్‌సర్, హెూషియార్‌పూర్, మొహాలీ, చండీగఢ్ మొదలుకుని రాజస్తాన్‌లోని జైసల్మేర్ దాకా పలు నగరాల్లో కరెంటు సరఫరా నిలిపేశారు. ఆయాచోట్ల రాత్రిపూట పలు డ్రోన్లతో పాటు పేలుడు శబ్దాలను గమనించినట్టు భద్రతా బలగాలు తెలిపాయి. ప్రజలు లైట్లన్నీ ఆర్పేసి ఇళ్లకే పరిమితం కావాలని పేర్కొన్నాయి.

**శ్రీకాకుళం:** భారత్‌పై గురువారం రాత్రి పాక్ దుస్సాహసానికి దిగింది. టీవీలు, సోషల్ మీడియాలో వార్తలు రావడంతో ఏం జరుగుతుందన్న దానిపై జిల్లావాసులు టీవీలు, ఫోన్లకు అతుక్కుపోయారు. ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్‌పై చేసిన దాడులు అనంతరం ఏర్పడిన పరిణామాలతో అందరు ఈ యుద్ధ వాతావరణంపై చర్చించుకుంటున్నారు. యుద్ధం వస్తే తమ సేవలను వినియోగించుకోవాలని మాజీ సైనికులు బుధవారం ప్రకటించిన విషయం తెలిసిందే. యుద్ధం వస్తే అప్రమత్తంగా ఉండడంపై జిల్లాలో ముందస్తు చర్యలు చేపట్టింది. ఇక జిల్లాలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు తనిఖీలు విస్తృతం చేశారు. విమానయాన శాఖ మంత్రిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు ఉండడంతో ఈ యుద్ధంలో ఆయన పాత్ర కూడా కీలకమని పలువురు భావిస్తున్నారు.



## ఎఫ్‌ఆర్ఎస్‌లో ట్యాంపరింగ్

*** జిల్లాలో 18 మంది వైద్యులపై చర్యలు * ఒకరిద్దరైతే ఆరుసార్లు ఫేస్ యాప్‌లో ట్యాంపరింగ్ చేసినట్టు గుర్తింపు * కొందరిపై వేటుకు ఉన్నతాధికారులు తర్జన భర్జన**

**శ్రీకాకుళం, మే 8(వార్త):** ఉద్యోగులు సమయపాలన పాటించేలా ఎన్ని యాప్‌లు తీసుకువచ్చినా కొందరి తీరు అధికారుల తీరు మారడం లేదు. ప్రభుత్వ సేవలు సక్రమంగా అందివ్వాలనే దృక్పథంతో ఏర్పాటు చేసిన ఎఫ్‌ఆర్ఎస్‌ను కొందరు వైద్యులు బురిడీ కొడుతున్నారు. గతంలో ఫింగర్ ప్రింట్‌లో మతలబు చేసి హాజరును వేస్తున్న వైనాన్ని గుర్తిం చిన సర్కార్ గత ప్రభుత్వం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) యాప్‌ను అమల్లోకి తీసుకువచ్చారు. దీనిని కొనసాగిస్తున్నారు. దీనిని సైతం మాయజాలం చేసి కొందరు ఉద్యోగులు టైమ్ ట్యాంపరింగ్ పాల్పడిన వైనం ఇటీవల వెలుగులోకి వచ్చింది. అందులో ప్రధానంగా వైద్య వృత్తిలో ఉన్న వారే వెలుగులోకి రావడం గమనార్హం. సమయానికి విధులకు రాకపోగా వచ్చినట్లు యాప్‌నే ట్యాంపరింగ్ చేస్తున్నట్టు వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు గుర్తించారు. ఎన్నిసార్లు అలా చేశారనే వివరాలను ఆ శాఖ ఉన్నతాధికారులు జిల్లాలకు పంపించారు. శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి ఆ జాబితాలో 16 మంది వైద్యులున్నారు. అందరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యులే. వీరిలో ఒక్కోసారే ఎక్కువ మంది ట్యాంపరింగ్ చేయగా 2,3,5,6 సార్లు కూడ చేసిన వైద్యులను ఉన్నతాధికారులు గుర్తించారు. అందిన సమాచారం మేరకు పీహెచ్‌సీల వారీగా పరిశీలిస్తే అక్కుల పేట, బట్టి గల్లేరు, బెలగాం, బొంతు, గోవిం దపురం, హిరమండలం, కరజాడ, కొర్లాం, కొత్తపల్లి, లావేరు, లింగాల వలస, మాణిక్యపురం, మెట్టూరు, నౌగాం, పురుషోత్తపురం, తొగరాం పీహెచ్‌సీల వైద్యులున్నారని వారి పేర్లుతో సహా తెల్చారు. అందులో ఎవ రెవరు ఎన్ని సార్లు ట్యాంపరింగ్ చేశారనేది జాబితాను సైతం జిల్లా డిఎం హెచ్‌ఓలకు అందజేశారని సమాచారం. దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నట్టు భోగట్టా. వైద్యులకు షోకాజ్ నోటీసు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు భావిస్తున్నట్టు సమాచారం.

## రావివలసలో ఉపాధి వేతనదారు మృతి

**టెక్కలి, మే 8 (నేడు న్యూస్):** టెక్కలి మండలం రావివలస గ్రామంలో ఉపాధి వేతనదారు అనపాన పార్వతి (55) గురువారం మృతి చెందింది. గ్రామ సమీపంలోని కొత్త చెరువు వద్దకు పనికి వెళ్లింది. పని చేస్తున్న సమయంలో ఎండకు తాళలేక అస్వస్థతకు గురైంది. ఆమెను టెక్కలిలోని జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా, పార్వతి గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546